




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 153 | ది.19-8-2024 | విజయవాడ | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో క్షత్రియ సేవా సమితి నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. కష్టపడే గుణం వల్లే క్షత్రియులు ఎక్కడైనా విజయవంతమవుతారని అన్నారు. ఇదే సామాజిక వర్గానికి చెందిన ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో బోసురాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సందర్భంగా దివంగత సినీనటుడు కృష్ణంరాజుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## శ్రీసిటీకి నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఉండవల్లిలో సోమవారం ఉదయం 10 గంటలకు తన నివాసం నుండి ముఖ్యమంత్రి బయలుదేరి 11.30 గంటలకు తిరుపతి ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా శ్రీసిటీకి సీఎం చంద్రబాబు వెళ్లి శ్రీసిటీలో పలు ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు పలు సంస్థలకు శంకుస్థాపన చేయనున్నారు.రూ.900 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటయ్యే ఈ సంస్థల ద్వారా 2,740 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయి. మరో రూ.1,213 కోట్ల పెట్టుబడులకు సంబంధించి నాలుగు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చు కోనున్న రాష్ట్ర ప్రభుత్వం.అనంతరం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో పలు కంపెనీల సీఈఓలతో సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శ్రీసిటీలో పర్యటన అనంతరం నెల్లూరు జిల్లా లో సోమశిల సాగునీటి ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శిస్తారు.తిరిగి సాయంత్రం ఉండవల్లి కి ముఖ్యమంత్రి చేరుకుంటారు.

## వైద్యుల నిరసనల వేళ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం కీలక ఆదేశాలు

- వైద్యుల నిరసనలపై ప్రతి 2 గంటలకు ఒకసారి పరిస్థితులపై నివేదిక పంపాలని హోంశాఖ ఆదేశాలు
- అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు
- కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనతో దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు
- పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న కేంద్రం

**న్యూఢిల్లీ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతోంది. హత్యకు నిరసనగా, హాస్పిటల్స్ వద్ద సరైన భద్రత కల్పించాలంటూ దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళనల బాట పట్టారు. ఈ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న కేంద్ర హోం మంత్రిత్వశాఖ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్యుల నిరసనలకు సంబంధించి ప్రతి 2 గంటలకు ఒక అన్ని రాష్ట్రాలు పరిస్థితిపై నివేదిక అందించాలని కోరింది. కోల్‌కతా హత్యాచారం ఘటనకు నిరసనగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆందోళనలు, శాంతిభద్రతల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరింది. ఫ్యాక్స్ లేదా ఈ-మెయిల్, వాట్సాప్ ద్వారా కేంద్ర హోంశాఖ కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులకు కూడా కేంద్రం వివరాలు పంపించడం గమనార్హం. ఇదిలావుంచితే.. వైద్యురాలిపై హత్యాచారం కేసులో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు మరోసారి రావాలంటూ ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు సీబీఐ సమన్లు జారీ చేసింది. ఆయనను విచారణకు పిలవడం ఇది మూడవ సారి. ఘోష్‌ను ఇదివరకే ఆగస్టు 16 (15 గంటలు), ఆగస్టు 17 (13 గంటలు) సీబీఐ ప్రశ్నించింది. ఇక ఇవాళ ఉదయం 11 గంటలకు మళ్లీ హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ కేసులో ఘోష్‌పై సీబీఐ ఫోకస్ చేయడం ఆసక్తికరంగా మారింది. కాగా హత్యాచారం జరిగిన తర్వాత ఘోష్ ప్రతిస్పందన ఏమిటి, విషాదానికి సంబంధించి ఆమె కుటుంబానికి, అధికారులకు ఎవరు తెలియజేశారు? ఎలా తెలియజేశారు?. వంటి విషయాలపై సీబీఐ దృష్టి సారించింది. ఇక ఘోష్‌తో పాటు ఈ ఘటనకు సంబంధించి వైద్యులు, పోలీసు అధికారులతో సహా 40 మందిని ప్రశ్నించాలని భావిస్తున్న సీబీఐ అధికారులు ఇప్పటికే 20 మంది వ్యక్తులను ప్రశ్నించారు.

## 2026లోనే శాసనసభ స్థానాల పెంపు

- స్పష్టం చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లలో శాసనసభ స్థానాల పెంపు 2026లోనేనని కేంద్రం స్పష్టం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3) ప్రకారం 2026లో జనాభా లెక్కల అనంతరమే ఏపీలో 175 నుంచి 225 శాసనసభ స్థానాలు.తెలంగాణలో 119 నుంచి 153 శాసనసభ స్థానాల పెంపు. నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడే ఎస్సీ ఎస్టీ స్థానాల పునఃసర్దుబాటు. ఆంధ్రప్రదేశ్ పునర్విభ జన చట్టం -2014ను న్యాయమంత్రిత్వ శాఖ ద్వారా మార్చి1, 2014న గెజిట్ లో ప్రచురించినట్లు వివరించింది. లోక్ సభలో తెరాస ఎంపీ బాల్కసు మన్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హరిభాయ్ చౌదరి ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు.

## మహిళా లోకానికి రాఖీ శుభాకాంక్షలు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- మహిళలను మహ రాణులుగా చూడటమే ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యం



**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మ కు ఇందిరమ్మ రాజ్యం లో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం పెద్దన్నగా అండగా ఉంటుందని తెలిపారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా ...వారి రక్షణే ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలకు ముందు మహిళలకు మాట ఇచ్చినట్లుగా అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా పథకాన్ని ప్రారంభించిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను మహిళలకు అందిస్తున్నదనీ చెప్పారు. అదే విధంగా డ్వాక్రా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను ఇచ్చామన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి ఈ ఐదు సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలు లక్ష కోట్ల రూపాయలు అందిస్తామన్నారు. మహిళలను మహాలక్ష్మి గా మా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా ఎప్పుడు అండగా ఉంటామని, రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీ సోదరీమణులకు రాఖీ శుభాకాంక్షలు చెప్పారు.

## ఏపీకి 'గ్రీన్ ఎనర్జీ చాంపియన్' అవార్డు



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 'గ్రీన్ ఎనర్జీ చాంపియన్' అవార్డు లభించింది. ఇండియన్ విండ్ పవర్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి గ్రీన్ ఎనర్జీ చాంపియన్ గా ఏపీని ప్రకటించింది. తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ, సీఈవో ఎం. కమలాకర్ బాబు కేంద్ర నూతన, పునరత్పాదక ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శి లలిత్ బోరా నుంచి అవార్డు స్వీకరించారు. ఈ అవార్డు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు పోటీ పడినా, ఏపీ వాటిని అధిగమించింది. కాగా, అవార్డు అందుకున్న సందర్భంగా కమలాకర్ బాబు మాట్లాడుతూ... ఈ అవార్డు ఏపీకి దక్కిందంటే ఆ ఘనత సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. గతంలో 2014-19 మధ్య కాలంలో పునరుత్పాదక ఇంధన రంగంలో చేసిన కృషి ఇప్పుడు అవార్డు రావడానికి కారణమైందని వివరించారు.

## తొలి తరం పాత్రికేయులు పురాణం త్యాగమూర్తి శర్మ మృతి



**తిరుపతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మదనపల్లె లో తొలి తరం పాత్రికేయులు పురాణం త్యాగమూర్తి శర్మ ఆదివారం కన్నుమూశారు.మదనపల్లె చరిత్రలో వెలకట్టలేని ఆయన కలం నుండి జాలువారిన అక్షరాలకు ఎప్పటికీ మరణం లేదు. తన తుది శ్వాస వరకు అక్షరాన్ని వీడలేదు. ప్రపంచ తత్వ వేత్త జిడ్డు కృష్ణమూర్తి లైబ్రరీ బాధ్యత లు చివరివరకు ఆయనే నిర్వర్తించారు. పాత్రికేయ విలువలకు నిలు వెత్తు నిదర్శనం తో పాటు వెలకట్టలేని విలువలు కలిగిన ఆ మేలు పర్వతానికి జిల్లాలోని పాత్రికేయులు శ్రద్ధాంజలి ఘటించారు.




## వార్తాప్రభ - పంచాంగం

**19-8-2024 సోమవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పూర్ణిమ రా. 11.56 వరకు
నక్షత్రం : శ్రవణం ప. 8.10 వరకు
తదుపరి ధనిష్ఠ తె. 5.45 వరకు
వర్జ్యం : ప.11.46 నుండి 1.12 వరకు
దుర్ముహూర్తం : ప.12.31 నుండి 1.21 వరకు
మ. 3.02-3.52
రాహుకాలం : ఉ.7.23 నుండి 8.57 వరకు
మంచి సమయం : ప. 9.52 నుండి 10.32 వరకు
సూర్యోదయం : 5.48కి
సూర్యాస్తమయం : 6.25కి



వార్తాప్రభ క్లాసిఫైడ్స్
తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఈరోజు చేసే పనులన్నింటిలో మంచి విజయం సాధిస్తారు. ఈరోజు పెట్టే పెట్టుబడుల వల్ల మీకు అదృష్టం కలిసొస్తుంది. మీ ఆదాయ వనరులు పెరుగుతాయి. అత్యంత గౌరవనీయమైన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇది భవిష్యత్తులో ప్రయోజనకరంగా ఉంటుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భాగస్వామ్యంతో వ్యాపారాన్ని నడుపుతుంటే, మీకు మంచి లాభాలు వస్తాయి. దీంతో మీకు సంతోషంగా గడిచిపోతుంది. అయితే ఈరోజు మీ ఆరోగ్యం కొద్దిగా బలహీనంగా ఉండొచ్చు. మీ ప్రేమ జీవితంలో కొత్తదనం, మాధుర్యం ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మతపరమైన ప్రదేశాలకు తీర్థయాత్రకు వెళ్లడం వల్ల మీ మనసుకు ప్రశాంతత కలుగుతుంది. వ్యాపారంలో ఏదైనా డీల్ చాలా కాలంగా నిలిచిపోయినట్లయితే, అది ఈరోజే ఖరారు కావొచ్చు. మీ కోసం కొత్త మొబైల్, కొత్త బట్టలు మొదలైనవాటి వంటి కొన్ని షాపింగ్ కూడా చేయొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అనేక రంగాల్లో కొత్త అవకాశాలను పొందుతారు. ఈ కారణంగా మీరు కుటుంబ సభ్యులందరి డిమాండ్లను సులభంగా నెరవేర్చగలుగుతారు. అంతేకాదు మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తారు. ఇది భవిష్యత్తు గురించి మీ చింతలను తగ్గిస్తుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలని ఆలోచిస్తుంటే, ఈరోజు దానికి శుభప్రదంగా ఉంటుంది. ఈరోజు ఆఫీసులో సహోద్యోగుల సహకారం లేని ప్రవర్తన కనిపిస్తుంది. సృజనాత్మక పనిని పూర్తి చేయడానికి ఈరోజు సమీప, దూర ప్రయాణాల సందర్భం ప్రబలంగా ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. ఈరోజు మీ సంపద పెరుగుతుంది. దీంతో మీ ఆర్థిక స్థితి బలపడుతుంది. మీ అత్తమామల నుండి ఎవరైనా మీ నుండి డబ్బు అప్పుగా తీసుకున్నట్లయితే, దానిని ఈరోజే తిరిగి పొందవచ్చు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. మీ పనులన్నీ ఈరోజు సులభంగా పూర్తవుతాయి. గత కొన్ని రోజులుగా మూతపడిన వ్యాపారం సజావుగా సాగుతుంది. సాయంత్రం మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులకు ఉన్నతాధికారుల నుంచి మంచి ఆశీస్సులు లభిస్తాయి. మీ నిర్లక్ష్యం కారణంగా ఈరోజు కుటుంబ వాతావరణం అల్లకల్లోలంగా మారొచ్చు. ఆస్తికి సంబంధించి ఏదైనా చట్టపరమైన విషయం ఉంటే, అది కూడా ఈరోజు మీకు విజయాన్ని అందించగలదు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మీ ఇంట్లో ఆనందం, శాంతి కోసం ప్రయత్నించాలి. మీ మాటలను నియంత్రించవలసి ఉంటుంది. ఈరోజు కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది. ఈరోజు మీరు మతం, పని పట్ల విధేయులుగా ఉంటారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏ పని చేయాలని నిర్ణయించుకున్నా మొదట్లో కొంత జాప్యం జరుగుతుంది. అయితే చివరకు అది పూర్తవుతుంది. ఉద్యోగులకు కార్యాలయంలో కార్యకలాపాలు మీ ఆలోచనకు విరుద్ధంగా ఉంటాయి. సహోద్యోగులు లేదా ఉద్యోగులు మీ అజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో రాజకీయాల్లో ఉండే వారికి పురోగతికి ప్రత్యేక అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రం వెలుపల వ్యాపారం చేసే వ్యక్తులు ఆర్థిక లాభాలతో పాటు వారి ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలను పొందుతారు. ఈ సాయంత్రం మీరు దేవ దర్శనంలో గడుపుతారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో సోదరులు, సోదరీమణులతో మంచి సమయం గడుపుతారు. వారి నుండి కొన్ని శుభవార్తలు కూడా వింటారు. విదేశాల నుండి వ్యాపారం చేసే వ్యక్తులు ఈరోజు కొన్ని శుభవార్తలు వింటారు. మీరు వ్యాపారంలో ఏదైనా రిస్క్ తీసుకోవలసి వస్తే, ఖచ్చితంగా తీసుకోండి.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) | INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com


ప్రొ॥ జి.రాంబాబు
సెల్ 991228666
9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
వసంత పంచమి శుభాకాంక్షలు
Maha Shivratri
LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
ఇల్లు ,స్థలాలు,పొలాలు
అమ్మదలచిన,కొనదలసిచమరియు
మీ జీవిత భద్రత కోసం లైఫ్/ హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60 COLOURFUL YEARS GOLDEN JUBILEE
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యూమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్
సెల్ : 6300148993
9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA Simply the Best


SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements
ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047


Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**మంగళగిరి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కొత్త బస్టాండ్ సెంటర్ లో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి చెందినట్లు ఆదివారం మంగళగిరి పట్టణ పోలీసులు తెలిపారు. ఇతని వయసు సుమారు 40 నుంచి 45 సంవత్సరంలో ఉండవచ్చు. ఎవరైనా మృతి చెందిన వ్యక్తిని గుర్తిస్తే సమాచారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ 8688831354 కు తెలియచేయాలని పట్టణ పోలీసులు కోరారు.


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# ఏకలవ్యుని జయంతికి మహా అన్నదానం, భారీ కేక్ కటింగ్ నిర్వహించారు.

- విలువిద్యలో ఏకలవ్యునికి పోటీగా ఎవరు రాలేరు.
- గురుభక్తిగా ఏకలవ్యుని బ్రొటనవేలును త్యాగం చేసిన మహావీరుడు. ఎస్సీ, ఎస్టీ,బీసీ సంఘాల నాయకులు.




**చిలకలూరిపేట,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. తొలిఏకాదశి పండుగ పర్వదినం రోజున ఆయన జయంతి కార్యక్రమం ఏ.పీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని, భారీ కేక్ కటింగ్ ను జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య ప్రారంభించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన తోపాటు ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ విలువిద్యలో ఏకలవ్యుని సాటికి, పోటీకి ఎవరు రాలేరని అంతటి ఔన్నత్యం కలిగిన వ్యక్తి జయంతి కార్యక్రమం జరుపుకోవడం మన అందరి అదృష్టంగా భావించాలన్నారు. ద్రోణాచార్యుని గురుకులంలో విలు విద్యను అభ్యసించాలనే కోరికతో ద్రోణాచార్యుని వద్దకు వెళ్లడంతో ఆయన తిరస్కరిస్తారు. ఎలాగైనా విలువిద్య నేర్చుకోవాలనే దృఢమైన సంకల్పంతో ద్రోణాచార్యుని ప్రతిమను బంకమట్టితో తయారుచేసి అతని విగ్రహాన్ని ప్రతిష్టించి కొన్ని విలువిద్యలను నేర్చుకున్నా మహోన్నతమైన వ్యక్తికి అని నాయకులు కొనియాడారు.గురు భక్తిని చాటుకోవడం కోసం ఏకలవ్యుడు బ్రొటన వేలును త్యాగంచేసి ద్రోణాచార్యునికి బహుమానం అందజేశారన్నారు. అంతటి మహావీరుని త్యాగం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, ఏపీ ప్రైవేట్ కాంపౌండర్స్, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్మిక,రైతాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సింగులెనిన్ బాబు,వారి మిత్ర బృందం, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, గౌరవ అధ్యక్షులు బి. చిన్న నాయక్, అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దేవర డేవిడ్, కోశాధికారి బి. రాంబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు సలికినీడి నాగరాజు, మండల నాయకులు కుంభ నాగేశ్వరరావు, మొగిలి నాగార్జున, నాయకులు యం.వెంకటేష్ నాయక్, ఆర్ . శ్రావణ్ నాయక్, ఆర్ సిద్దయ్య నాయక్, ఆర్. దుర్గా నాయక్ , మహేష్ నాయక్ కారుచోల గోపి,తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సుంకిశాలను సందర్శించిన విజిలెన్స్ దర్యాప్తు బృందం : ప్రమాదంపై ఆరా

**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** హైదరాబాద్ తాగునీటి కోసం ఏర్పాటు చేస్తున్న సుంకిశాల ప్రాజెక్టులో సంభవించిన ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సందర్శించింది. ఈ నెల 2న రిటైనింగ్ వాల్ కూలిన విషయం తెలిసిందే. ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటైనింగ్ వాల్ ఎలా కూలింది? ప్రాజెక్టు ప్రస్తుత స్థితి మొదలగు వివరాలను నమోదు చేసుకొని త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మాత్రమే ఘటనా స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# 12వ బిపి మండల్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బి. సి .నేతలు భేరీ రామ్ చందర్ యాదవ్



**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దార్ల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ దివాస్ 12 వ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్రర్ యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ యాదవ్ 12వ దివస్ మండల్ వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 7 నుండి ఆగస్టు 25 వరకు జరుపబడునన్నారు. బీసీ సోదరులందరూ కూడా బీపీ మండల్ దివస్ కార్యక్రమాలని ఐక్యమత్యంతో జరపాలని, బిపి మండల్ విద్యుత్ ప్రసాద్ యాదవ్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని, భారత దేశవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన కులాలు బీసీల్లో స్థితిగతుల మీద అధ్యయనం చేసి బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పియాలని చేయాలని, రాజకీయవాటా, విద్యా, వైద్యం, ఉద్యోగాలు అన్ని రంగాల్లో దామాషా పద్ధతిన రిజర్వేషన్ కల్పియాలని పోరాడిన గొప్ప మహనీయులు బిందెశ్వర్ ప్రసాద్ యాదవ్ అన్నారు. బీపీ మండల్ ఆశయాలను అన్ని కుల సంఘాలు ఐక్యమై ప్రభుత్వాల మీద పోరాడి మన హక్కులు మనం సాధించుకోవాలని భేరి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము బీసీల కులగనన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాటిచ్చారన్నారు. ఆ మాట కట్టుబడి ఉండాలని, రాబోయే స్థానిక ఎలక్షన్లో ముందే బీసీ కులగలను చేపట్టి దామాషా పద్ధతిన రిజర్వేషన్లు బీసీలకు సర్పంచ్, వార్డ్ మెంబర్, ఎంపిటిసి, జడ్పిటిసి, జిల్లా పరిషత్తు, మున్సిపల్ వార్డ్ మెంబర్, కౌన్సిలర్, చైర్మన్లు, కార్పొరేటర్ గా రాజకీయవాటా కల్పించాలని కోరారు ఇవి ఇచ్చిన తర్వాతనే స్థానిక ఎలక్షన్లకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బీసీఐకి వేదిక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు దొంతిబొయిన శ్రీనివాస్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, అశోక్ పద్మశాలి, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం కిరణ్, మరియు బీసీ కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# బ్రోచర్ ఆవిష్కరణ



**కాకినాడ రూరల్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కాకినాడ విద్యుత్ నగర్ భాష్యం స్కూల్ నందు విస్ కె.ప్రాజెక్ట్స్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాసం అపార్ట్మెంట్స్ బ్రోచర్ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, టిడిపి కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శ్రీ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, బోళ్ళ కృష్ణ మోహన్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొని బ్రోచర్ ను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రాజెక్ట్స్ వారు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోషుల్ని వదిలి పెట్టే ప్రసక్తే లేదు

- తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.నరసింహా యాదవ్



**తిరుపతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతికి సంబంధించిన.. ఫైల్స్ ను ఆహుతి చేయడానికే ఈ ఫైల్స్ ఫైరింగ్ జరుగుతున్నదని, దీని వెనుక ఉన్న దోషుల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్ తెలిపారు. తిరుపతి ప్రెస్క్లబ్లో ఆదివారం మీడియా ముందు నరసింహ యాదవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి , దోపిడీలపై శ్వేత పత్రం విడుదల చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని తప్పులను బయటపెట్టి దోపిడి దారులను శిక్షిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రవి నాయుడు , చేజర్ల మనోహరాచారి , ఆర్. సి . మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయం లో సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు

● ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ నాయకులు



**మంగళగిరి, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలను పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి లచ్చన్న అని, రాజకీయాలకు అతీతంగా పేదల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. దేశంలో వల్లభభాయ్‌పటేల్‌కు, ఏపీలో లచ్చన్నకు సర్దార్ బిరుదు ఉందని, వారిద్దరు తమ బిరుదును సార్థకం చేసుకుని దేశంలో, రాష్ట్రంలో సేవలందించారన్నారు. రైతుల కోసం శ్రీకాకుళం నుంచి మద్రాసు వరకు పాదయాత్ర చేసినట్లు తెలిపారు. నేటితరం యువత ఆయనను మార్గదర్శకంగా తీసుకుని సమస్యలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, ఎంటీఎంసీ జనసేన అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతి రావు, పట్టణ బీజేపీ అధ్యక్షులు కాండ్రు భాను కిషోర్, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, మున్నంగి శివ శేషయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, జొన్నాదుల బాలకృష్ణ, రుద్రు మురళీకృష్ణ, చాగంటిపాటి పూర్ణచంద్రరావు, గోసాల రాఘవ, తన్నీరు కృష్ణ, తాత కోటయ్య, ఒడిశా నరేష్, తిరుమల శెట్టి మురళీకృష్ణ ,తుమ్మ శ్యాం, కాట్రు రవికుమార్, చింతా జగన్మోహన్ రావు, ఉయ్యూరు శీనుబాబు, చింతా సాంబశివరావు, పాగోలు శంకరరావు, ఇజ్జిగాని వీర శంకరరావు, ఇజ్జిగాని భవాని శంకర్, పంది అంకమ్మరావు, చింతా సత్యనారాయణ, పలగాని ప్రసాద్, పాగోలు ధర్మారావు, పలగాని సదాశివరావు, గోరా బాలాజీ, గోరా రంగారావు, జెముడుగాని మహి గౌడ్, వాకా సతీష్ కుమార్, జూపల్లి వెంకటేశ్వరరావు, కోవిలాకర్ రాకేష్ జి, పలగాని గంగాధర్, పలగాని నాగబాబు, చావలి వుల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభినందన అందుకున్న పిలగల కొండల రావు కు యాదవ సంఘం నేతల శుభాకాంక్షలు



**ఏలూరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** నిబద్ధత,సేవాత్పరతతో నిరంతరం ప్రజాశ్రేయస్సును కాంక్షిస్తూ, ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి,అటు అధికారులు,ఇటు ప్రజల మన్ననలు అందుకుంటున్న ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్ ఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిలగల కొండలరావు సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేయడం హర్షదాయకం అని ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు ప్రశంసల జల్లు కురిపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి యాదవ్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వ , జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తదితర ఉన్నతాధికారుల సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్న కొండలరావు ని ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు ఆదివారం ఏలూరు జిల్లా యాదవ సంఘం భవనం లో జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ప్రజాసమస్యలపై తక్షణం స్పందించే అరుదైన అధికారుల్లో కొండలరావు ప్రథమ స్థానంలో నిలుస్తారని, సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు కొనియాడారు. అనంతరం ఆయన ను యాదవ సంఘం నాయకులు చిదరబోయిన శ్రీనివాసరావు, ఉక్కు సూరి గోపాలకృష్ణ ,కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి) , గొర్ల రామారావు ,బొట్టా అజయ్ , ఆకుల గంగాధర్,చిట్టిబోయిన సాయిబాబు , కొట్టి నాగభూషణం ,పసుములూరి ప్రభు ,గుడ్ల గౌరీశంకర్ మాస్టారు,కాట్రు రాజు ,పిలగల రెడ్డయ్య ,కొలుసు కృపానందం తదితరులు దుశ్శాలువాలతోనూ,పూల మాలలతోనూ ఘనంగా సన్మానించారు.వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్,స్వీట్ మ్యాజిక్ అధినేత ఐఎమ్ఆర్ మోహన్ రావు ,వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది కూడా కొండలరావు ని ఘనంగా సన్మానించారు.

**బాడీ బిల్డర్ పూర్ణచంద్రరావు యాదవ్ కు ప్రోత్సాహక సాయం అందజేత**

ఇటీవల పాలకొల్లు లో జరిగిన రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్ గా నిలిచి,స్వర్ణ పతకం కైవసం చేసుకుని, మిస్టర్ ఆంధ్ర టైటిల్ ను సొంతం చేసుకున్న ఏలూరు తూర్పు వీధి వాస్తవ్యులు కొల్లిపర పూర్ణచంద్రరావు యాదవ్ ను ఇదే కార్యక్రమంలో ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. రానున్న కాలంలో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొనేందుకు నిర్విరామంగా సాధన చేస్తున్న నేపథ్యంలో పూర్ణచంద్రరావు కు ప్రోత్సాహం అందించే ఉద్దేశంతో రూ.12,000/- (పన్నెండు వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు అప్పటికి అప్పుడు సమిష్టిగా అందజేశారు. అందులో బొట్టా అజయ్ రూ.2000/-, చిదరబోయిన శ్రీనివాసరావు రూ.1000/-, ఉక్కు సూరి గోపాలకృష్ణ రూ.1000/-,కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి) రూ.1000/-, గొర్ల రామారావు రూ.1000/-, ఆకుల గంగాధర్ రూ.1000/-, చిట్టిబోయిన సాయిబాబు రూ.1000/-, కొట్టి నాగభూషణం రూ.1000/-,నెరుసు రాంబాబు మాస్టారు రూ.1000/-,నెరుసు తాతారావు రూ.1000/-, కొల్లిపర సీతయ్య రూ.1000/-ఇచ్చి పూర్ణచంద్రరావు యాదవ్ కు ప్రోత్సాహక సాయాన్ని అందించడంలో సహకరించారు. పూర్ణచంద్రరావు జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ ప్రారంభోత్సవం..

● కన్నుల పండుగగా జరిగిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ● ప్రారంభోత్సవం మరియు శ్రీనివాస కళ్యాణ మహోత్సవంకు భారీగా హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు ● రాజధానికి ముఖద్వారమైన తాడేపల్లిలో అతిపెద్ద కన్వెన్షన్ హాల్ గా శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ ఉండబోతుంది: శ్రీ ఫార్చున్ గ్రూప్ ప్రతినిధి కొండా ప్రతాప్ రెడ్డి




**తాడేపల్లి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి రోడ్డులోని అపర్ణ అమరావతి-1 ఎదు-రు శ్రీ ఫార్చ్యూన్ గ్రూప్ వారి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ (ఫంక్షన్ హాల్) ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. కన్వెన్షన్ ప్రాంగణంలో వేద పండితుల ఆశీర్వాద వచనాలతో,మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా ప్రారంభోత్సవం జరిగింది.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ ఫార్చ్యూన్ గ్రూప్ ప్రతినిధి కొండా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆధునిక హంగులతో 3 ఎకరాల విస్తీర్ణంలో,ఒకేసారి మూడువేల మంది అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధంగా ఈ కన్వెన్షన్ ను నిర్మించామని అన్నారు.150 కార్లు పార్కింగ్ చేసుకునే సౌకర్యంతో పాటు, అధునాతన విద్యుత్ కాంతులతో, పచ్చని గార్డెన్ తో రిస్టారును తలపిస్తుందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజితో పాటు వాటర్ ఫౌంటైన్స్, చక్కటి ప్రశాంతమైన ఆహ్లాదకర వాతావరణంలో కన్వెన్షన్ హాల్ నిర్మించామని ఆయన తెలిపారు...సకల సౌకర్యాలతో, అత్యాధునిక వసతులతో కన్వెన్షన్ నిర్మించడంపై ప్రారంభోత్సవ మరియు శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకకు హాజరైన అతిథులు విశేషంగా చర్చించుకున్నారు...ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ గ్రూప్ అధినేతలు కొండా ప్రతాపరెడ్డి, తమ్మా అనిల్ రెడ్డి, కొండా అశోక్ రెడ్డి, తమ్మా వీరారెడ్డి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, స్థానికులు,మహిళలు, తదితరులు వేలాదిగా పాల్గొన్నారు

## మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామివారికి శేషవస్త్రం సమర్పించిన టిటిడి ఈవో

**తిరుమల,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా మంత్రాలయం శ్రీ గురురాఘవేంద్ర స్వామివారి 353వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా టిటిడి తరపున ఈవో శ్రీ జె.శ్యామలరావు దంపతులు ఆదివారం శేషవస్త్రం సమర్పించారు. హైందవ సనాతన ధర్మవ్యాప్తికి కృషి చేసిన సద్గురువుల భగవత్ భాగవత సేవల దృష్ట్యా 2006వ సంవత్సరం నుంచి శ్రీ రాఘవేంద్రస్వామివారికి శ్రీవారి శేషవస్త్రాన్ని టిటిడి సమర్పిస్తోంది. సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి వారి కృపతో శ్రీ రాఘవేంద్రస్వామివారు జన్మించారు. శ్రీరాఘవేంద్రస్వామి పూర్వాశ్రమ నామధేయం కూడా వెంకన్న భట్ట, వెంకటాచార్యగా ప్రశస్తి. ముందుగా మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామివారికి ఈవో జె శ్యామలరావు శేషవస్త్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామివారు ఈవో దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# మెడికో విద్యార్థిపై జరిగిన అమానుష హత్యాచారాన్ని ఖండించండి





**తిరుపతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కోల్ కత్త లోని ఆర్ జి కెర్ ప్రభుత్వ వైద్య కళాశాల మేడికో విద్యార్థి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలమైంది . ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి ప్రాంగణంలో , ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ఎస్ వి వైద్య కళాశాల ల్యాబ్ టెక్నీషియన్ పారా మెడికల్ విద్యార్థులు, మరియు తిరుపతి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్, తిరుపతి ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థుల నిరసనకు సంఘీభావం తెలిపారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరి గిరిబాబు ఆధ్వర్యంలో శాంతియుతమైన ర్యాలీ నిర్వహించి రుయా ఆసుపత్రి ప్రాంగణంలో వైద్య విద్యార్థులకు సంఘీభావం తెలపడం జరిగినది.ఈ సందర్భంగా ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ గతంలోని ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఒక్కతాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలు దిగడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమం. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అమానుష అత్యాచారం జరిగిన తీరు రోజురోజుకు వెలుగులోకి వస్తున్న విషయాలు దృష్ట్యా ఈ ఉదాంతం దేశమంతటా కదిలించింది. ఆసుపత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా ప్రతిష్టమైన చట్టాలను రూపకల్పన చేయాలని, సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని వైద్య విద్యార్థులు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ప్రభుత్వాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్య సిబ్బంది, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, జనరల్ సెక్రెటరీ కేసి సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ వీర కిరణ్, ట్రెజరర్ బాలసుబ్రమణ్యం, యూనియన్ సభ్యులు, ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులు, ఐఎంఏ ప్రతినిధులు, పారామెడికల్ సిబ్బంది, పారామెడికల్ విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు హెడ్ కానిస్టేబుల్, హోంగార్డు ల సస్పెన్షన్



**చంద్రగిరి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసినా నిర్లక్ష్యం చేసినందుకు హెడ్ కానిస్టేబుల్ 2882 బసవయ్య, హోమ్ గార్డ్ 1457 సుధాకర్ లను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సస్పెండ్ చెసి.. సమాచారం తెలిసినా నిర్లక్ష్య ధోరణి చూపిన చంద్రగిరి సీఐ సీఐ రామయ్య కి చార్జి వే-ంమో ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణ పాటించడంలో విఫలమైనట్లు గుర్తించిన ఫలితంగా కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.నిర్లక్ష్యం ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తామనీ మరియు ప్రజల విశ్వాసాన్ని పొందడంలో రాజీ పడే ఏ ప్రవర్తనను సహించమనీ ఎస్పీ అన్నారు.సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందనీ, తదుపరి శాఖాపరమైన విచారణను ఎదుర్కోవలసి ఉంటుందన్నార. పోలీసింగ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం మరియు శ్రేష్ఠత చాలా ముఖ్యం నిబద్ధతను విస్మరిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చంద్రగిరి మండలం మల్లయ్య పల్లి గ్రామం నుండి అక్రమంగా గ్రావెల్ ను తవ్వి, టిప్పర్ లారీల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నట్లు చంద్రగిరి సీఐ కి స్థానికులు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు పై విచారించి గ్రావెల్ అక్రమ రవాణాను అడ్డుకొని చర్యలు తీసుకోవాలని చంద్రగిరి రక్షక్ మొబైల్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. బసవయ్య, హోంగార్డు సుధాకర్ లను సిఐ ఆదేశించారు.సదరు రక్షక్ మొబైల్ పోలీసులు అక్రమ గ్రావెల్ తవ్వకాలను, రవాణాను అడ్డుకోకపోగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు.పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదని స్థానికులు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి విచారణ జరిపారు. అక్రమార్కులకు వంత పాడినట్లు నిరూపణ కావడంతో క్రమశిక్షణ చర్యలలో భాగంగా సదరు రక్షక్ మొబైల్ హెడ్ కానిస్టేబుల్, హోంగార్డు లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చి, అలాగే చంద్రగిరి సీఐ కి చార్జి మెమోను ఇచ్చారు.జిల్లాలో ఎవరైనా అవినీతికి పాల్పడిన లంచం తీసుకున్న, విధులలో అలసత్వం వహించిన, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తన కలిగిన అట్టి వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపెంచించేది లేదని ఘాటుగా జిల్లా పోలీసులులను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరించారు.

# అత్యవసర సమయములో చిన్న పిల్లలకు అందించవలసిన చికిత్స పై అవగాహన



**తిరుపతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి , చిన్న పిల్లల విభాగం లో అత్యవసర సమయాలలో చిన్న పిల్లలకు అందించవలసిన చికిత్స పై చిన్నపిల్లల వైద్యులకు , వైద్య విద్యార్థులకు , సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఆదివారము చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ చిన్నపిల్లల నిపుణులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నపిల్లల నిపుణులైన కేరళ రాష్ట్రానికి , కొట్టాయం నుండి ఈరోజు ఎస్వీ వైద్య కళాశాలకు విచ్చేసిన డాక్టర్ బాలచందర్, అత్యవసర సమయాల్లో చిన్న పిల్లలకు ఇచ్చే వైద్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి కూలంకషంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వైద్యులకు వివరించారు. చిన్నపిల్లల అత్యవసర చికిత్స కార్యక్రమానికి, కర్ణాటక రాష్ట్రం, చిక్బల్లాపూర్ నుండి డాక్టర్ వెంకటాచలపతి, లక్నో నుండి డాక్టర్ ఘనశ్యామ్ చౌదరి, హిందూపూర్ నుండి డాక్టర్ కేశ వులు, అతిథులుగా విచ్చేశారు. రేషనల్ ఇవాల్యుయేషన్ అఫ్ క్రిటికల్ ఇన్ఫెక్షన్ ఇన్ పిడియాట్రిక్ ఎమర్జెన్సీ మరియు ప్రాజెక్ట్ ఏంజెల్, అనే అం శముల మీద సమావేశం , చర్చ గోష్టి నిర్వహించి, ( యాని ము ఖ ద్వారా క్యాన్సర్ అవగాహన కార్యక్రమం జరిగింది). మన ప్రాంత ంలో వచ్చే జ్వరాలు (ట్రాపికల్ ఫీవర్స్ ), స్క్రబ్ టైఫాస్, మలేరియా, డెంగీ, లెప్టో స్పైరసిస్, మరియు టైఫాయిడ్ వ్యాధుల పట్ల తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, చిన్నపిల్లల నిపుణులకు అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్యం గురించి ఎస్వీ వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగ వైద్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగ ప్రొఫె సర్ డాక్టర్ కిరీటి, డాక్టర్ అంజన్ కుమార్, అసిస్టెంట్లు అసోసియేట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ దగ్గరకు వెళితే నాలుక ఎందుకు చూపించమంటారో తెలుసా!




వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. డబ్బు పోతే సంపాదించుకోవచ్చు కానీ ఆరోగ్యం చెడిపోతే తిరిగి ఆరోగ్యవంతులుగా మారడం చాలా కష్టమని పెద్దలు పదే పదే చెబుతారు. అందుకే ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తారు. ఎప్పుడైనా మనకు చిన్న అనారోగ్యంగా అనిపిస్తే వైద్యుల దగ్గరికి వెళతాం. వైద్యుల దగ్గరికి వెళ్ళిన సందర్భంలో డాక్టర్లు ముందు మనల్ని నాలుక చూపించమని అడుగుతారు.

**ఆరోగ్యవంతుల నాలుక ఇలా అసలు** డాక్టర్లు నాలుక ఎందుకు చూపించమంటారు? నాలుక ద్వారా డాక్టర్లు గుర్తించేది ఏమిటి? మన నాలుక ఏ సంకేతాలను ఇస్తుంది? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి నాలుక గులాబీ రంగులో ఉంటుంది. లేత గులాబీ రంగు, ముదురు గులాబీ రంగులో నాలుక ఉంటుంది. నాలుక పైన సన్నని తెల్లటి పొర కూడా ఉంటుంది. ఆరోగ్యకరంగా ఉన్న వ్యక్తి నాలుక ఎప్పుడు తేమగా ఉంటుంది.

**నాలుక రంగు బట్టి అనారోగ్యం గుర్తిస్తారు** డాక్టర్ల దగ్గరికి వెళ్ళినప్పుడు నాలుకను చూసి నాలుక తేమగా ఉందా, డ్రై గా ఉందా.. నాలుక పైన ఏమైనా మచ్చలు ఉన్నాయా? నాలుక ఏ రంగులో కనిపిస్తుంది. అన్న దానిని బట్టి ఆరోగ్య సమస్యలను గుర్తిస్తారు. నాలుకపై తెల్లని మచ్చలు ఉంటే ఈస్ట్ ఇన్ఫెక్షన్కు సంకేతంగా చెబుతారు. నాలుక నల్లగా కనిపిస్తే గొంతులో బ్యాక్టీరియా, ఫంగస్ వంటి కారణంగా నల్లగా మారినట్టు గుర్తిస్తారు. కొన్ని సందర్భాలలో నాలుక నలుపు రంగులోకి మారడం క్యాన్సర్ ని కూడా సూచిస్తుందని చెబుతారు. నాలుక పసుపు నీలి రంగుల్లోకి మారితే ఇవే సమస్యలు ఉన్నట్టు ఇక నాలుక పసుపు రంగులోకి మారితే కామెర్లుగా భావిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో నాలుక పసుపు రంగుగా మారడం డయాబెటిస్ కి కూడా సంకేతంగా చెబుతారు. నాలుక నీలిరంగులోకి మారినట్టు కనిపిస్తే అది గుండె సంబంధిత వ్యాధులను సూచిస్తుందని చెబుతారు. గుండె శరీరంలో రక్తాన్ని సరిగ్గా పంపు చేయని సమయంలో నాలుక నీలిరంగులోకి మారుతుంది. రక్తంలో సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేనప్పుడు నాలుక నీలిరంగులోకి మారుతుంది.

**నాలుక ఎర్రగా మారితే ఏమవుతుంది** అంటే నాలుక ఎర్రగా మారినట్టు కనిపిస్తే విటమిన్ లోపం ఉన్నట్టు, జ్వరం ఉన్నట్టు సంకేతంగా చెబుతారు. నాలుక మృదువుగా మారితే ఇన్ఫెక్షన్లు, ఐరన్, ఫోలిక్ ఆసిడ్ లోపమని గుర్తిస్తారు. నాలుక తెల్లబడితే రోగ నిరోధక వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుందని గుర్తిస్తారు. ఇక నాలుక పగిలినట్టుగా కనిపిస్తే అది సోరియాసిస్ వంటి సమస్యలకు సంకేతంగా చెబుతారు. అందుకే డాక్టర్లు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు నాలుక చూపించమని అడుగుతారు.

# పడుకునే ముందు అరటి పండు తింటున్నారా...?

అరటిపండ్లు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తుంది. పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు రాత్రి పూట పెరగకుండా నివారిస్తుంది.రాత్రి పూట అరటి పండు తినడం వల్ల కలిగే ఉపయోగాల గురించి మీకు తెలుసుకోవాలని ఉందా? అరటి పండులో పోషకాలు ఎక్కువగా ఉండటంతో పాటు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.



**రాత్రి పూట అరటి పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

**మంచి నిద్ర:** అరటి పండులో మెలటోనిన్ అనే హార్మోన్ ఉంటుంది. ఇది నిద్రను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు అరటి పండు తినడం వల్ల మంచి నిద్ర పడుతుంది.

**గుండె ఆరోగ్యం:** అరటి పండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.



**మంచి జీర్ణం:** అరటి పండులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మానసిక ఒత్తిడి తగ్గుదల: అరటి పండులో విటమిన్ బి6 ఉంటుంది. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. కండరాల నొప్పి తగ్గుదల: అరటి పండులో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, అరటి పండు తినడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం: చక్కెర స్థాయిలు: అరటి పండులో చక్కెర అధికంగా ఉంటుంది. కాబట్టి, చక్కెర వ్యాధి ఉన్నవారు తక్కువ పరిమాణంలో తినాలి. కేలరీలు: అరటి పండులో కేలరీలు కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు తక్కువ పరిమాణంలో తినాలి.

# శ్రీసిటీ లో ఏర్పాట్లను పర్యవేక్షస్తున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





**శ్రీసిటీ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ సిటీ లోని పలు కంపెనీలను ప్రారంభించడానికి విచ్చేయుచున్న సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ శ్రీసిటీ లో ముందస్తు ఏర్పాట్లను ఆదివారం పర్యవేక్షించారు .సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లపై శ్రీ సిటీ అధికారులు, జిల్లా పోలీస్ విభాగం అధికారులతో సమావేశమై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ అధికారులు, పోలీస్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో మరోసారి బయటపడ్డ ఉగ్రమూకలు

- అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్ కు చెందిన ఉగ్రవాది రిజ్వాన్ కు షెల్టర్

**హైదరాబాద్, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఆరు నెలలు సికింద్రాబాద్ లో రిజ్వాన్.ఇటీవల అరెస్ట్ చేసిన పోలీసులు విచారణలో సంచలన విషయాలు. దేశంలో ఎక్క ఉగ్రవాద దాడులు జరిగినా దాని మూలాలు హైదరాబాద్ తో ముడిపడి ఉంటున్నాయి. హైదరాబాద్ లో మరోసారి ఉగ్రవాద మూలాలు బయటపడ్డాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్ కు చెందిన ఉగ్రవాది రిజ్వాన్ అలీని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఫరిదాబాద్ సరిహద్దులో ఎన్ఐఏ అరెస్ట్ చేశారు. న్యాయస్థానం అనుమతితో కస్టడిలోకి తీసుకున్న పోలీసులకు విచారణ చేయడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రిజ్వాన్ అలీ యువతను ఉగ్రవాదంవైపు మళ్లించడంలో దిట్ట. సుమారు ఏడాది కాలంగా పరారీలో ఉన్న ఇతడిపై ఎన్ఐఏ రూ. 3 లక్షల రివార్డు ప్రకటించింది. రిజ్వాన్ కేరళతో పాటు హైదరాబాద్ లోనూ తలదాచుకున్నట్లు విచారణలో తేలింది. నగరానికి చెందిన ఘోరీతో రిజ్వాన్ నిత్యం సంప్రదింపులు జరిపినట్లు తేటతెల్లమైంది. రాష్ట్ర నిఘా విభాగానికి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ నుంచి ఓ ప్రత్యేక బృందం హుటాహుటిన ఢిల్లీ బయలుదేరి వెళ్లింది..



శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ దంపతులు అనంతరం బెంగళూరు మారియట్ హొటల్ లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు పవిత్ర రెడ్డి , డాక్టర్ కౌశిక్ రెడ్డిలకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన వైయస్ జగన్, వైయస్ భారతి దంపతులు

-శ్రీకాళహస్తి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :

# మోపిదేవి సుబ్రహ్మణ్యేస్వర స్వామి ఆలయంలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక పూజలు





**చల్లపల్లి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సుభిక్షమైన రాష్ట్రాన్ని సాకారం చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మోపిదేవి సుబ్రహ్మణ్యేస్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభివృద్ధిలో దేశంతో పోటీ పడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి దైవ ఆశీస్సులు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించి ఆశీర్వదించారు. ఆలయంలోని కళ్యాణ మండపంలోని నూతన వధూవరులుతో మంత్రి కొల్లు రవీంద్ర ముచ్చటించారు. నూతన జీవితంలో అడుగుపెడుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆగష్టు 19న తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రావణ పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 19వ తేదీన శ్రావణ పౌర్ణమి గరుడసేవ జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడసేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.

# వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య అత్యంత పాశవికం నిందితలను కఠినంగా శిక్షించాలి.

- జాతీయ సభ్యులు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు తెలుగుదేశ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ నాగరాజు



**తిరుపతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కోల్‌కత్తాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలెజి పీజీ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య పాశవిక చర్యని ,నేషనల్ మెంబర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుపతి జిల్లా డా,ఎస్ నాగరాజు పేర్కొన్నారు. వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం, హత్యకు నిరసనకు వైద్యులు, జూనియర్ వైద్యులు చేపట్టిన ధర్నాకు శనివారం దేశవ్యాప్తంగా విజయవంతమైందని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల ప్రాణాలు రక్షించే వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు వుందని చెప్పారు. నిరంతరం రోగులకు సేవలు అందించే వైద్యులపై దాడులు చేయడం అమానుష చర్యని తెలిపారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆర్.జి. కార్ విద్యార్థినిపై కొందరు సైకోలు మానవ మృగాల్లా విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. మహిళలకు పని ప్రదేశాల్లో, కళాశాలలో రక్షణ కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి మానవ మృగాల ను , బాధ్యులైన అందరిని తక్షణమే కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాల దేనిని ఆయన ఆయన సూచించారు.

# పల్లావఝుల వెంకట శైలజ రచించిన సాయిచరిత శతకం ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాయి చరిత శతకాన్ని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. తొలి కాపీని మండలి మాజీ డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ద ప్రసాద్‌కు అందించారు. దేశ చరిత్ర, సంస్కృతిని పరిరక్షించేందుకు భారతీయ సాహిత్య పరిషత్ చేస్తున్న సేవల్ని కొనియాడారు. సమాజంలో మార్పు కోసం, ప్రజలకు సమాజం పట్ల అవగాహన కల్పించడం కోసం పల్లా వఝుల వెంకట శైలజ రచనలు అద్భుతం అన్నారు. సమాజాన్ని మార్చగల శక్తి కేవలం రచనలకు, పుస్తకాలకు మాత్రమే ఉందన్నారు. పుస్తకానికి ఉన్న శక్తిని గుర్తించిన వారి జీవితాల్లో వెలుగులు తథ్యం అన్నారు. ప్రజలంతా పుస్తక పఠనంపై శ్రద్ధ పెడితే మెరుగైన జీవనం సాకారమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో భారతీయ సాహిత్య పరిషత్ ఉపాధ్యక్షులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం, ఆర్‌కె విద్యా సంస్థల అధి నేత బండి రామకృష్ణ, ప్రముఖ సాహితీ వేత్త చింతలపాటి మురళీకృష్ణ, ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రముఖ సాహతీవ్తే ధన్వంతరీ ఆచార్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్ష్ను గొర్రిపాటి గోపీచంద, రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, సామాజిక కార్యకర్త పి.వి.ఫణికుమార్, మానవత స్వచ్ఛంద సవా సంస్థ అధ్యక్షులు పి.శ్రీరాం, సాహితీమిత్రలు లంకిశెట్టి బాలాజీ, ఇండియ్ కల్చరల్ అసోయేషన్ అధ్యక్షులు భవిష్య, ప్రముఖకథ రచయి మేరీ కృపాబాయి, తెలుగు భాషా సమాఖ్యు చెందిన అప్పినేడి పోతురాజు, భగవద్గీ స్వర్ణ పతక గ్రహీత జొన్నలగడ్డ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్ లకి షో కాజ్ నోటీసు, 4 ఉద్యోగుల సస్పెన్షన్

- ముందస్తు అనుమతి లేకుండా ఆఫీసు కాగితాలు దహనం తీవ్రంగా పరిగణించడం జరిగింది - కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పోలవరం ఎడమ కాలువ భూసేకరణ కార్యాలయంలో ప్రాధాన్యత లేని కాగితాలను ముందస్తూ అనుమతి లేకుండా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన దహనం చేసి అంశాన్ని విధుల్లో నిర్లక్ష్య వైఖరి గా భావించి నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు , ఇద్దరూ డిప్యూటీ తహసీల్దార్ లకి షో కాజ్ నోటీసు జారీ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. శనివారం స్థానిక ధవళేశ్వరం పోలవరం ఎడమ కాలువ భూసేకరణ కార్యాలయ (ఎల్ ఎం సి – ఎల్ ఏ) కార్యాలయ ఆఫీసు కు చెందిన కాగితాలు దహనం ఘటన ను తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రాథమిక విచారణలో సంబంధిత పత్రాలు ప్రాధాన్యత లేనివిగా గుర్తించినప్పటికీ, విధుల విషయంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ నిర్వహణ, వాటినీ భద్రపరిచే అంశాల పై అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, జాగ్రత్త వహించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా , బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించిన సంబంధిత అధికారులు, ఉద్యోగులు పై శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఆమేరకు పోలవరం ఎడమ కుడి కాలవ (ఎల్ ఎ) కార్యాలయనికి చెందిన కొన్ని కాగితాల దహనం చేసిన సీనియర్ అసిస్టెంట్ లు కే. నూకరాజు, కారం బేబి, స్పెషల్ రెవెన్యు ఇనస్పెక్టర్ కె. కళా జ్యోతి, ఆఫీసు సభార్డినేట్ కె. రాజశేఖర్ లను సస్పెండ్ చెయ్యడం జరిగింది.డిప్యూటీ తహసీల్దార్ లు ఏ. కుమారి, ఏ. సత్య దేవి లకి షో కాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఈ విషయంలో సమగ్ర శాఖా పరమైన విచారణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఈ ఘటన నేపధ్యంలో ధవలేశ్వరం పోలీస్ స్టేషన్లో చేసిన డిప్యూటీ కలెక్టర్ కె వేదవల్లి ఫిర్యాదు చెయ్యడం జరిగింది. పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 211/2024 ఎఫ్ ఐ ఆర్ గా పోలీసులు నమోదు చేశారు. ఆమేరకు పోలీసు స్టేషన్ లో under section 326 (ఎఫ్) రీడ్ విత్ 3(5) భారతీయ న్యాయ సమ్మత చట్టం మరియు సెక్షన్ 4 ఆఫ్ ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చట్టం 1984 ను అనుసరించి పోలీసు లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు, అదే విధంగా శాఖ పరంగా కూడా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

# దేశ అభివృద్ధికి టెక్నాలజీ రంగం ఎంతో ముఖ్యం

- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి
- టెక్నాలజీ రంగంలో దూసుకుపోతున్న జెనెసిస్ ఇన్ఫర్మేటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్



**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** దేశ అభివృద్ధికి టెక్నాలజీ రంగం ఎంతో ముఖ్యం. ఆ రంగంలో దూసుకుపోతున్న సంస్థ జెనెసిస్ ఇన్ఫో (జెనెసిస్ ఇన్ఫర్మేటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ) అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్స్ డిజైన్స్, క్వాంటమ్ ఐ మెషిన్ సొల్యూషన్స్, సైబర్‌సెక్యూరిటీ, ఆటోమేషన్ & రోబోటిక్స్, క్లౌడ్ టెక్నాలజీస్, ఐఓటీ, స్మార్ట్ సిటీ ట్రాఫిక్ సొల్యూషన్స్, కార్పొరేట్ ట్రైనింగ్ వంటి సరికొత్త టెక్నాలజీలో కొత్త పుంతలు తొక్కిస్తోంది జెనెసిస్ ఇన్ఫో. టెక్నాలజీ పరంగా గత 18 సంవత్సరాలుగా విశేషమైన సేవలను అందించింది ఈ సంస్థ. 50కి పైగా ఐటీ ప్రొడక్ట్లు ను సృష్టించింది ఈ సంస్థ. రాబోయే రోజుల్లో ఎన్నో వండర్స్ ను చేయబోతోంది. ముఖ్యంగా భవిష్యత్తు మొత్తం ఏఐ టెక్నాలజీపై ఆధారపడబోతోంది.. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది జెనెసిస్ ఇన్ఫో. ఏ1రంగంలో పరిశోధన, అభివృద్ధి చేయడంలో జెనెసిస్ ఇన్ఫో ముందు వరుసలో ఉంది. భారత్ టెక్ ఇండస్ట్రీ భవిష్యత్తు ఏఐతో ముడిపడి ఉందని భావించింది జెనెసిస్ ఇన్ఫో. దేశంలోని వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, గణనీయమైన ఆర్థిక వృద్ధి సాధించడమే లక్ష్యంగా జెనెసిస్ ఇన్ఫో పని చేస్తోంది., యూఎస్‌ఏ, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, దేశాలు, యూరప్‌లో కూడా కంపెనీ తన ప్రాజెక్టులను మెగా స్పీడ్ తో పూర్తి చేస్తోంది. శేరిలింగంపల్లి మండలంలోని, హైటెక్ సిటీ, సైబర్ గేట్ వే లో 18వ వార్షికోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సంస్థ 18వ వార్షికోత్సవానికి జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెనెసిస్ ఇన్ఫర్మేటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.వినయ్ సరికొండ, చైర్మన్ నాగరాజు, వైస్ ఛైర్మన్ రమేష్ సంతానంలు దుంద్ర కుమారస్వామిని సత్కరించారు. జెనెసిస్ ఇన్ఫో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆశిస్తూ ఉన్నానని దుంద్ర కుమారస్వామి తెలిపారు.

# వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

- ఎం రామకృష్ణ ఐఎఫ్ టి యు రాష్ట ప్రధాన కార్యదర్శి




**విజయవాడ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కలకత్తా రాష్ట్రంలో ఆర్జికార్ వైద్య కళాశాలలో జూనియర్ డాక్టర్ పై ఈనెల 14వ తారీఖున పది మంది మానవ మృగాలు అత్యాచారం , హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆదివారం నాడు మొగల్రాజపురం మెట్రో ఎదురుగా ఐఎఫ్ టి యు, పిడిఎస్ యు, బీసీ డబ్ల్యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు వేధింపులు అరికట్టాలని, వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించా లని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మహిళలపై దాడులా సిగ్గు సిగ్గు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గిఫ్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, బీసీ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరవాలి మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చీమకుట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాలే ఈ ఘటన పట్ల నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరమ న్నారు. ఇప్పటికైనా దోషులను కఠినంగా శిక్షించాలని మహిళలకు భద్రత, స్వేచ్ఛ కల్పించే విధంగా పాలకవర్గ విధానాలు ఉండాలని. రాజ్యాంగంలో స్త్రీకి అనేక హక్కులు చట్టాలు కల్పించిన ద్రోణాచలు వరకట్నాత్యులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు నాయకులు సుబ్బారావు, నాని, కనకారావు, నాయుడు రాము, పిడిఎస్యు నాయకులు వేణు, సిరి చందన్ తదితరులు పాల్గొన్నారు

# అన్నా-చెల్లెళ్ల అనుబంధం -రక్షాబంధన్ - గాంధీ సెంటర్లో రాఖీల షాపులు తళ తళ

- నందిగామ గాంధీ సెంటర్లో రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక షాపులు నిర్వహించారు.

**నందిగామ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** హిందువులు ఎంతో పవిత్రంగా జరుపుకునే శ్రావణమాసంలో రక్షా బంధన్ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉంది. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది ఈ రక్షాబంధన్. భారత దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క హిందువులే కాకుండా కులమతాలకు అతీతంగా రక్షాబంధన్ పండుగను జరుపుకుంటారు. ఒక్క అన్న తన చెల్లికి భద్రత భరోసానిస్తూ ఎల్లపుడు తనకు రక్షణగా ఉండేందుకుచెల్లెలు కట్టే రాఖీ ఎంతో పవిత్రమైనది. అయితే ప్రస్తుతం రాఖి పండుగ సందర్బంగా వివిధ రకాల రాఖిలు ప్రత్యేక ఆకర్షనగా నిలుస్తున్నాయి.గతంలో రక్షా బంధన్ అనగానే మొదటగా రాఖీలుస్పాంజ్ తో తయారు చేసి వాటికీ మెరుగులు అద్ది చేసేవారు. కానీ ప్రస్తుతం ట్రెండ్ కు తగ్గటుగా డిజైన్ డిజైన్ రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. అందులో ప్రస్తుతం గోల్డ్ ప్లేటడ్, సిల్వర్ ప్లేటడ్ రాఖిలు ఒక ఎత్తయితే కస్టమైస్డ్ ఫోటో ప్రింటెడ్ రాఖిలు ప్రేత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మరోపక్క ఆంధ్రప్రభ కెమెరాకి చిక్కిన పేట్ కా బంధన్– అంటే కడుపు నింపుటకు కష్టపడి చిన్నపిల్లలకు ఆట వస్తువులు అమ్మేవాళ్లు రాఖీ పండుగ రోజు రాఖీ కొని వాళ్ల పిల్లలకు ఈ ప్లాస్టిక్ బొమ్మలు కొంటె వచ్చిన డబ్బులతో కడుపు నింపుకొని జీవితం సాగిస్తున్నామని తెలిపారు.

**NOTICE**
**IN THE HON'BLE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA**
**F.D.P.NO.8/2023**
**IN**
**O.S.NO.1034/2015**

Between :
Prattipati Tirupathamma @ Lakshmi and other's ... Petitioner
AND
Abburi Appa Rao and Other's ... Respondents
To
2nd Respondent : Bandla Ragamalika, W/o. Yedu Sekhar, Hindu, Aged about 35 years, resident of Unguturu Village, Amaravathi Mandal, Guntur District-522016.
3rd Respondent:Bandla Yadu sekhar, S/o. Venkata Rao,Hindu, Aged about 41 years, resident of Unguturu Village,Amaravathi Mandal, Guntur District-522016.
The above named Petitioner filed a Final Decree petition in the Suit against the Respondents for the Hon'ble court pleased to appoint an advocate commissioner to divide the Petition Shedule property as per the preliminary decree and for other reliefs and the said petition was posted to 27-08-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street
Suryaraopet,Vijayawada-2
Ph: 2432345; 9848128444

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188